TGTEL/26/A5513

వార్తదీపిక

ప్రచురణ :సంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 58 | 12 శనివారం సెప్టెంబర్ 2026 | వెల: 02 | పేజీలు:04

బొల్లారం మద్రాస్ రెజిమెంట్ ఆయుధాల చోరీ.. నలుగురు నిందితుల అరెస్ట్: సీవీ ఆనంద్ సంచలన వివరాలు

- ఆగస్ట్ 31న బెల్ ఆఫ్ ఆర్మ్స్‌లో ఆయుధాల చోరీ
- ఆర్మ్స్ ఇన్ ఛార్జ్, అమ్యునేషన్ సెక్షన్ ఇన్ ఛార్జ్ ల సహకారం
- 28, 29 తేదీల్లో రెక్కీ నిర్వహించిన మల్లేశ్




హైదరాబాద్‌లోని బొల్లారంలో ఉన్న మద్రాస్ రెజిమెంట్ బెల్ ఆఫ్ ఆర్మ్స్‌లో జరిగిన భారీ ఆయుధాల చోరీ కేసును పోలీసులు, మిలిటరీ అధికారులు అత్యంత సమర్థవంతంగా ఛేదించారు.

ఫాంహౌస్‌లో కేసీఆర్ కుట్ర...

- మహిళా అధికారుల ముందు అభ్యంతరకరంగా వ్యవహరించారు: రేవంత్ రెడ్డి...

శాసనసభ సజావుగా జరగకుండా కేసీఆర్ ఫాంహౌస్‌లోనే కుట్రలు జరిగాయన్న రేవంత్ రెడ్డి ప్రజాప్రతినిధులను, పోలీసులను దూషిస్తూ మూడు రోజులు సభను అడ్డుకున్నారని మండిపాటు బీఆర్ఎస్ కుట్రలను కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సమర్థవంతంగా తిప్పికొట్టారని ప్రశంస

శాసనసభను సజావుగా సాగనివ్వకుండా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన ఆయన ఫాంహౌస్‌లోనే కుట్రలు పన్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. అధికారం పోయినా అహంకారం వీడని బీఆర్ఎస్ నాయకులు పోలీసు అధికారులను, ప్రజాప్రతినిధులను దూషిస్తూ మూడు రోజుల పాటు సభాకార్యక్రమాలను అడ్డుకున్నారని మండిపడ్డారు. ఈరోజు నిర్వహించిన కాంగ్రెస్ శాసనసభా పక్ష (సీఎల్పీ) సమావేశంలో ఎమ్మెల్యేలను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి సుదీర్ఘ ప్రసంగం చేశారు. సభలో అధికారులపై అనుచితంగా ప్రవర్తించడమే కాకుండా, సభాపతిని అత్యంత తీవ్ర పదజాలంతో దూషించారని, మహిళా అధికారుల ముందే టీషర్టులు విప్పి అభ్యంతరకరంగా నిరసన తెలపడం బీఆర్ఎస్ ఎమ్మెల్యేల దిగజారుడుతనానికి నిదర్శనమని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరసన తెలిపిన దళితులు నడిచిన నేలను బీఆర్ఎస్ నేతలు శుద్ధి చేసి దళితులను ఘోరంగా అవమానించారని మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం నుండి జరిగిన ఈ అవాంఛనీయ ఘటనలన్నింటిపై ప్రభుత్వం తరఫున సమగ్ర విచారణకు ఆదేశించామని వెల్లడించారు. బీఆర్ఎస్ కుట్రలను సమర్థవంతంగా తిప్పికొట్టిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే రాజకీయంగా ఎదిగిన సునీత లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి లాంటి నాయకులు ఇప్పుడు అదే పార్టీకి నష్టం చేయాలని చూడటం దారుణమని సీఎం అన్నారు. కాంగ్రెస్ అవకాశం ఇవ్వకపోయి ఉంటే వారు రాష్ట్రస్థాయి నాయకులుగా ఎదిగేవారా? అని ప్రశ్నించారు. పోలీస్ సిబ్బందిలో కూడా కేటీఆర్‌కు తన రూపమే కనిపిస్తున్నట్టుందని, అందుకే అధికారులపై అంత ఆక్రోశంతో దాడులకు తెగబడుతున్నారని ఎద్దేవా చేశారు.



...మిగతా 2 లో...

ఢిల్లీలో మోదీ-పుతిన్ 'కార్ డిప్లమసీ'...


- భారత్ మండపంలో ద్వైపాక్షిక చర్చల అనంతరం ప్రయాణం
- మళ్లీ అదే సీన్ ఎందుకంత స్పెషల్?
- మోదీ-పుతిన్ ఒకే కారులో ఇన్నోప్రామ్ ప్రదర్శనకు
- బిష్కెక్‌లోనూ ఒకే కారులో వెళ్లిన ఇద్దరు నేతలు
- టియాంజిన్‌లోనూ ఇదే తరహా దృశ్యం

పుతిన్‌కు ఢిల్లీలో ఘన స్వాగతం

భారత్-రష్యా స్నేహబంధానికి మరోసారి ఆసక్తికర దృశ్యం కనిపించింది. ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ శుక్రవారం ఒకే కారులో ప్రయాణించారు. ఢిల్లీలోని భారత్ మండపంలో ద్వైపాక్షిక చర్చలు ముగిసిన వెంటనే ఇద్దరు నేతలు కలిసి ఇన్నోప్రామ్ ఎగ్జిబిషన్‌ను సందర్శించేందుకు ఒకే కారులో వెళ్లారు.



గల్వాన్ తర్వాత మారుతున్న సీన్..



- మోదీతో జిన్‌పింగ్ భేటీకి ముందు చైనా కీలక ప్రకటన
- విభేదాలను పరిష్కరించుకుంటామని స్పష్టీకరణ
- 2019 తర్వాత భారత్‌కు జిన్‌పింగ్ తొలిసారి రాక
- 2024లో గస్తీ ఒప్పందంతో కీలక పరిణామం
- వరుసగా మూడో ఏడాది మోదీ-జిన్‌పింగ్ భేటీ
- బ్రిక్స్ సహకారంపై జిన్‌పింగ్ కీలక ప్రసంగం

మంత్రి పదవి నుంచి కొండా సురేఖ తొలగింపుపై

కేటీఆర్ సంచలన ఆరోపణలు

- కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించడంపై కేటీఆర్ స్పందన
- సీఎం సోదరుల భూ కుంభకోణాన్ని బయటపెట్టినందుకే సురేఖపై వేటు వేశారని ఆరోపణ
- కాంగ్రెస్ హయాంలో దేశంలోనే అతిపెద్ద భూ కబ్జా జరుగుతోందని విమర్శ
- నిషేధిత భూముల జాబితా 16 లక్షల నుంచి కోటి 16 లక్షల ఎకరాలకు పెరిగిందని వెల్లడి



రాష్ట్ర మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తొలగించడం వెనుక భారీ భూ కుంభకోణం దాగి ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులకు సంబంధించిన భూ అక్రమాలను కొండా సురేఖ కుమార్తె వెలుగులోకి తీసుకువచ్చినందుకే ఆమెపై వేటు పడిందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో దేశంలోనే అతిపెద్ద భూ కబ్జా పర్వం కొనసాగుతోందని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ...మిగతా 2 లో...

22ఏ అనేది పోరపాటు కాదు..

కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన దుర్మార్గం: హరీశ్ రావు

- రేవంత్ రెడ్డి భూములను కాజేయడమే పనిగా పెట్టుకున్నారన్న హరీశ్
- మంత్రి పొంగులేటి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్
- సామాన్యుల ఆస్తులను 22ఏ నుంచి తొలగించాలన్న హరీశ్



తెలంగాణలో నిషేధిత భూముల జాబితా 22ఏ వివాదంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 22ఏ జాబితాలో భూములను చేర్చడం కేవలం సాంకేతిక పొరపాటు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం దురుద్దేశంతో చేసిన పెద్ద దుర్మార్గమని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో 22ఏ బాధితులతో బీఆర్ఎస్ నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ...మిగతా 2 లో...

పురపాలక పాలనలో ట్రాన్స్‌జెండర్లు.. అసెంబ్లీలో కీలక

బిల్లుకు ఆమోదం...

- మున్సిపల్ కార్పొరేషన్లలో ట్రాన్స్‌జెండర్లకు కో-ఆప్షన్ సభ్యులుగా అవకాశం
- తెలంగాణ మున్సిపాలిటీల చట్ట సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం
- హైదరాబాద్ వెలుపల 9 కార్పొరేషన్లలో ఒక్కో ట్రాన్స్‌జెండర్‌కు ప్రాతినిధ్యం
- ప్రజా జీవితంలో భాగస్వామ్యం కల్పించడమే లక్ష్యమన్న ప్రభుత్వం
- బిల్లుకు మద్దతు తెలిపిన బీజేపీ, సీపీఐ సభ్యులు



తెలంగాణ ప్రభుత్వం మరో చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని మున్సి పల్ కార్పొరేషన్లలో ట్రాన్స్‌జెండర్లకు కో-ఆప్షన్ సభ్యులుగా ప్రాతినిధ్యం కల్పించే బిల్లుకు శాసనసభ శుక్రవారం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో పురపాలక పరి పాలనలో, విధాన నిర్ణయాల్లో ట్రాన్స్‌జెండర్ల భాగస్వామ్యానికి మార్గం సుగమమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరఫున రాష్ట్ర శాసనసభా వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబు 'తెలంగాణ మున్సిపాలిటీల (నాలుగో సవరణ) బిల్లు, 2026'ను సభలో ప్రవేశపెట్టారు. 2019 నాటి తెలంగాణ మున్సిపాలిటీల చట్టానికి ఈ బిల్లు సవరణలు ప్రతిపాదిస్తుంది. దీని ప్రకారం, హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) వెలుపల ఉన్న తొమ్మిది మున్సిపల్ కార్పొరేషన్లలో ఒక్కో ట్రాన్స్‌జెండర్‌ను నామినేటెడ్ సభ్యునిగా కో-ఆప్ట్ చేసుకునే అవకాశం కలుగుతుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగానే ఈ సంస్కరణలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ బిల్లుకు బీజేపీ, సీపీఐ సహా ఇతర పక్షాల సభ్యులు మద్దతు ప్రకటించగా, అనంతరం సభ దీనిని ఏకగ్రీవంగా ఆమోదించింది.

రేవంత్ డైరెక్షన్‌లోనే అంతా జరిగింది...

- ఢిల్లీలో జాతీయ మహిళా కమిషన్‌కు సబితా ఇంద్రారెడ్డి ఫిర్యాదు
- బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై విచక్షణారహితంగా దాడి చేశారన్న సబిత
- ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ఉంటుందని వ్యాఖ్య
- తోపులాటలో జగదీశ్వర్ రెడ్డి కిందపడిపోయారని ఆవేదన



తెలంగాణ అసెంబ్లీ ముట్టడి సందర్భంగా బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై పోలీసులు విచక్షణారహితంగా దాడి చేశారని ఆరో పిస్తూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఢిల్లీ వేదికగా తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఆమె జాతీయ మహిళా కమిషన్ చైర్ పర్సన్‌తో పాటు జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యులకు ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆమె, తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద జరిగిన ఘటనలు దేశంలోనే ఎక్కడాలేని విధంగా కౌర వసభను తలపించాయని మండిపడ్డారు.ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతిపక్షాలకు ఉంటుందని, అయితే 30 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్న తమను శాసనసభ లోపలికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారని సబితా ఇంద్రారెడ్డి వాపోయారు. కనీసం మహిళా ప్రజాప్రతినిధులనైనా సభలోకి అనుమతించాలని విన్నవించినా పోలీసులు పట్టించుకోలేదని, మహిళా ఎమ్మెల్యేల జుట్టు పట్టుకుని లాగడమే కాకుండా, పురుష ఎమ్మెల్యేలను కిందపడేసి తొక్కేశారని ఆరోపించారు. ...మిగతా 2 లో...

TGTEL/26/A5513 వార్త దీపిక

బీసీ కులగణనను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలి

ప్రతి కులానికి ప్రత్యేక యూనిక్ కోడ్ కేటాయించాలి -- బీసీ సంక్షేమ సంఘం డిమాండ్



సంగారెడ్డి: దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జాతీయ జనగణనలో బీసీ కులగణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం 2025 మే 1న ఢిల్లీలో జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించి ప్రకటించిన విషయం తెలిసిందే.అయితే ప్రస్తుతం నిర్వహించనున్న కులగణనలో బీసీల జనాభాను శాస్త్రీయ పద్ధతిలో లెక్కించకుండా, ఓబీసీ కుటుంబాలను సమగ్రంగా నమోదు చేయకుండా, ప్రత్యేక బీసీ కాలమ్ ఏర్పాటు చేయకుండా, ప్రతి కులానికి ప్రత్యేకమైన యూనిక్ కోడ్ కేటాయించకుండా కులగణన నిర్వహిస్తే బీసీలకు తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉందని బీసీ సంక్షేమ సంఘం - సంగారెడ్డి జిల్లా ఆందోళన వ్యక్తం చేసింది.జాతీయ జనగణనలో బీసీలకు సంబంధించిన ఖచ్చితమైన జనాభా గణాంకాలు అందుబాటులో ఉండాలంటే ప్రతి బీసీ కుటుంబాన్ని, ప్రతి కులాన్ని శాస్త్రీయంగా మరియు పారదర్శకంగా నమోదు చేయాలని సంఘం డిమాండ్ చేసింది. బీసీల జనాభా ఆధారంగా విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం, సంక్షేమ పథకాలు, రిజర్వేషన్లలో న్యాయం జరగాలంటే సమగ్ర కులగణన అత్యంత అవసరమని పేర్కొంది.ఈ డిమాండ్ల సాధన కోసం బీసీ సంక్షేమ సంఘం -- సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట "బీసీల ధర్మ పోరాట దీక్ష" నిర్వహించారు. ఈ దీక్షలో బీసీ నాయకులు, విద్యార్థి నాయకులు, యువజన నాయకులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు.కులగణనలో ప్రత్యేక బీసీ కాలమ్ ఏర్పాటు చేయాలని, ప్రతి బీసీ కులానికి ప్రత్యేక యూనిక్ కోడ్ కేటాయించాలని, ప్రతి బీసీ కుటుంబాన్ని ఖచ్చితంగా లెక్కించాలని నాయకులు డిమాండ్ చేశారు. బీసీల జనాభాకు సంబంధించిన ఖచ్చితమైన గణాంకాలు లేకుండా భవిష్యత్తులో బీసీలకు సముచిత న్యాయం చేయడం సాధ్యం కాదని వారు పేర్కొన్నారు.బీసీల భవిష్యత్తు తరాలకు న్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి శాస్త్రీయమైన, సమగ్ర, పారదర్శకమైన బీసీ కులగణన నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం -- సంగారెడ్డి జిల్లా డిమాండ్ చేసింది.దీక్షలో పాల్గొన్న నాయకులు నిర్మలా జగారెడ్డి - డీసీసీ అధ్యక్షురాలుపుష్పా నాగేష్ -- ఆర్.సి. పురం మాజీ కార్పొరేటర్శ్రీమతి వినీత సంతోష్ మునిసిపల్ చైర్మన్ సంగారెడ్డి గొరుగంటి రమేష్ కుమార్- బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు సుకూరి జగదీశ్వర్ -- బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడురమేష్ గౌడ్. కల్లు గీత కార్మిక సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలు యాదవ్ లాడే మల్లేష్ యాదగిరి ప్రభు గౌడ్ ఎ .రామ్ నారాయణ శ్రీనివాస్ గౌడ్ పద్మారావు నాగరాజ్‌లి ?చీ వీరేశం
లి ?ు రవి

ఫాంహౌస్‌లో కేసీఆర్ కుట్ర...

మొదటిపేజీ తరువాయి

పాలనాపరంగా కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల మైలురాయిని పూర్తి చేసుకున్న సందర్భంగా, చేపట్టిన సమగ్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకే ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు సీఎం వివరించారు. చారిత్రక భవనంలో శాసన మండలిని పునఃప్రారంభించుకోవడమే కాకుండా, అసెంబ్లీలోని సెంట్రల్ హాల్‌ను ప్రారంభించి మాజీ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు పేరు పెట్టామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని, కేంద్రం చేపట్టబోయే జనాభా లెక్కల్లోనూ ఈ తెలంగాణ నమూనాను అమలు చేసేలా ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఇదే సమయంలో 'ఎస్ఐఆర్' పేరుతో లక్షలాది ఓట్లను తొలగించే పెద్ద కుట్ర జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో వయోజనుల జనాభా 103 కోట్లుగా ఉంటే, ఓటర్ల జాబితాలో మాత్రం కేవలం 88 కోట్లే చూపిస్తున్నారని, అంటే దాదాపు 15 కోట్ల ఓట్లు గల్లంతయ్యాయని వివరించారు. ఎమ్మెల్యేగా మళ్లీ గెలవాలనుకునే ప్రతీ ఒక్కరూ తమ నియోజకవర్గాల్లో ఓటు హక్కు పరిరక్షణను అత్యంత తీవ్రంగా పరిగణించాలని నిర్దేశించారు. శాసనసభ చర్చల్లో క్రమం తప్పకుండా పాల్గొనాలని, హాజరు శాతాన్ని కాపాడుకుంటూ స్థానిక సమస్యలను సభ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యేలకు సూచించారు.

ఢిల్లీలో మోదీ-పుతిన్ 'కార్ డిప్లమసీ'...

మొదటిపేజీ తరువాయి

రెండు దేశాల పరిశ్రమలు, వాణిజ్య శాఖలు కలిసి ఈ ప్రదర్శనను నిర్వహిస్తున్నాయి. మోదీ, పుతిన్ ఒకే కారులో ప్రయాణించడం ఇదే తొలిసారి కాదు. ఆగస్టు 31న కిర్గిస్థాన్‌లోని బిష్కెక్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సు సందర్భంగా కూడా ఇద్దరూ ఒకే కారులో ప్రయాణించారు. ద్వైపాక్షిక చర్చల తర్వాత ప్రపంచ నోమాడ్ గేమ్స్ ప్రారంభోత్సవానికి కలిసి వెళ్లారు.గత ఏడాది చైనాలోని టియాంజిన్‌లో జరిగిన ఎస్‌సీవో సదస్సు సమయంలోనూ మోదీ, పుతిన్ ఒకే కారులో ద్వైపాక్షిక భేటీ వేదికకు వెళ్లారు. దీంతో ఈ విధానాన్ని విశ్లేషకులు 'మోదీ కార్ డిప్లమసీ'గా అభివర్ణిస్తున్నారు. సోషల్ మీడియాలోనూ ఈ దృశ్యాలు పెద్ద చర్చకు దారితీశాయి.ఢిల్లీలో జరిగిన భేటీలో మోదీ.. పుతిన్‌కు రష్యన్ భాషలోకి అనువదించిన 'తిరుక్కురళ్' పుస్తకాన్ని బహుమతిగా ఇచ్చారు. తమిళ కవి, తత్వవేత్త తిరువళ్లువర్ రచించిన ఈ గ్రంథంలో 1,330 కురళ్లు ఉన్నాయి. నీతి, సంపద, ప్రేమ వంటి అంశాలపై ఇందులో బోధనలు ఉన్నాయి. ఈ పుస్తకాన్ని రష్యన్‌లోకి అనువదించారు.భేటీకి ముందు మోదీ, పుతిన్ ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఈ ఏడాదిలో ఇద్దరు నేతలు కలుసుకోవడం ఇది రెండోసారి. ఆగస్టు 31న బిష్కెక్‌లో జరిగిన ఎస్‌సీవో సదస్సు సందర్భంగా తొలిసారి భేటీ అయ్యారు.18వ బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో పుతిన్ శుక్రవారం ఢిల్లీకి చేరుకున్నారు. విమానాశ్రయంలో కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ఆయనకు స్వాగతం పలికారు. సెప్టెంబర్ 12, 13 తేదీల్లో భారత్ మండపంలో బ్రిక్స్ సదస్సు జరగనుంది. భారత్ బ్రిక్స్ అధ్యక్షతకు 'బిల్డింగ్ ఫర్ రెసిలియెన్స్, ఇన్నోవేషన్, కోఆపరేషన్ అండ్ సస్టెయినబిలిటీ' అనే థీమ్‌ను ఎంచుకుంది.

మంత్రి పదవి నుంచి కొండా సురేఖ తొలగింపుపై కేటీఆర్ సంచలన ఆరోపణలు

మొదటిపేజీ తరువాయి

శుక్రవారం తెలంగాణ భవన్‌లో '22ఏ' నిషేధిత భూముల బాధితులతో జరిగిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. మంచిర్యాలలో మొదలైన ఈ భూ కుంభకోణం వ్యవహారం ముదరడంతో, దానిని కప్పిపుచ్చేందుకు కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 16 లక్షల ఎకరాలుగా ఉన్న 22ఏ నిషేధిత భూముల జాబితా, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏకంగా కోటి 16 లక్షల ఎకరాలకు పెరిగిందని కేటీఆర్ వివరించారు. రాష్ట్రంలో జరుగుతున్న భూదందాకు ఇదే నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. ఒక మంత్రి కుమార్తె ప్రభుత్వంలోని అవినీతిని ప్రశ్నిస్తే, ఏకంగా ఆ మంత్రినే పదవి నుంచి తొలగించడం దారుణమని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ఈ ఉదంతం కాంగ్రెస్ పాలనలో పారదర్శకత ఎంతలా లోపించిందో తేటతెల్లం చేస్తోందని ఆయన విమర్శించారు.

22ఏ అనేది పోరపాటు కాదు..

కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన దుర్మార్గం: హరీశ్ రావు

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం 'భూ భారతి' పేరుతో ప్రజల భూములకు 'భూ హారతి' పడుతోందని ధ్వజమెత్తారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను పక్కనపెట్టి భూములను కాజేయడమే పనిగా పెట్టుకున్నారని, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 30 వేల ఎకరాల పాలిటెక్నిక్ కళాశాలల భూములపై కన్నేశారని హరీశ్ రావు ఆరోపించారు. భూ సమస్యల పరిష్కారానికి ఫోన్ చేస్తే చాలని ప్రచారం చేసుకున్నారని, కానీ నేరుగా వెళ్లి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసినా బాధితులకు ఎలాంటి పరిష్కారం దొరకడం లేదని ఎద్దేవా చేశారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తున్న ప్రభుత్వం... బడా బాబులు నిర్మించిన అక్రమ నివాసాల జోలికి మాత్రం వెళ్లడం లేదని విమర్శించారు.రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఏమాత్రం నైతిక బాధ్యత ఉన్నా వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. 2ఏ నిషేధిత జాబితా నుంచి ముఖ్యమంత్రి నివాసాన్ని తొలగించినప్పుడు, అదే జాబితాలో ఉన్న సామాన్య ప్రజల నివాసాలను, భూములను ఎందుకు తొలగించడం లేదని నిలదీశారు. తక్షణమే పేదల, సామాన్యుల ఆస్తులను 22ఏ జాబితా నుంచి తొలగించాలని, బాధితులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ ముందుండి పోరాటం చేస్తుందని హరీశ్ రావు స్పష్టం చేశారు.

సెప్టెంబర్ 17న ప్రతి ఇంటా దీపాలు వెలిగించాలి: రాంచందర్‌రావు

మొదటిపేజీ తరువాయి

ప్రజలకు సేవ చేయడం ద్వారా మరింత చేరువ కావడం, అలాగే పార్టీ కార్యకర్తల్లో సేవా భావాన్ని పెంపొందించడమే ఈ అభియాన్ ప్రధాన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు.అభియాన్ ఆరంభ రోజైన సెప్టెంబర్ 17న 'ఆశీర్వాద్ కా దియా' పేరిట రాష్ట్రంలోని ప్రతి ఇంట్లో దీపాలు వెలిగించి ప్రధానమంత్రికి శుభాకాంక్షలు తెలియజేయాలని రాంచందర్ రావు పార్టీ శ్రేణులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. నెల రోజుల పాటు సాగే ఈ ఉత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరాలు, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వివరించారు.మోదీ పాలనలో జన్‌ధన్ యోజన, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) ద్వారా పేదలను నేరుగా బ్యాంకింగ్ వ్యవస్థతో అనుసంధానించి సంక్షేమ ఫలాలను పూర్తి పారదర్శకంగా అందిస్తున్నామని ఆయన తెలిపారు. యూపీఐ, డిజిటల్ చెల్లింపుల విప్లవంతో భారత్ ప్రపంచ డిజిటల్ పేమెంట్ రంగంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. పీఎం విశ్వకర్మ, పీఎం స్వనిధి, ముద్ర రుణాల ద్వారా చేతివృత్తిదారులు, వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులకు ఆర్థిక చేయూతనిస్తున్నామని గుర్తుచేశారు. ఈ క్రమంలోనే 'మేరే సప్నో కా భారత్', 'సేవా కీ కహానీ', 'సేవా జ్యోతి కలశ్ యాత్ర', 'సుశాసన్ సేవా సంవాద్' వంటి పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, మోదీ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేస్తామని పేర్కొన్నారు.

తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ -82 - సంగారెడ్డి జిల్లా

నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిలు అన్నగారి అధ్యక్షతన మరియు ఎస్పీడీసీఎల్ కంపెనీ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి, సెక్రటరీ వెంకటేష్, స్టేట్ బాడీ మెంబర్ బాలకృష్ణ, నాయకులు దుర్గా నాయక్, సుధాకర్, దశరథ్ మరియు సంగారెడ్డి జిల్లా కార్మికుల సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడు, కార్తీక్ జనరల్ సెక్రెటరీ, సాయిలు



సీపీ అంబర్ కిషోర్ ఝా ని కలిసిన మంథని మున్సిపల్ చైర్మన్ పొడ్నాల శ్రీనివాస్

వార్త దీపిక న్యూస్ :

రామగుండం పోలీస్ కమిషనర్ (సీపీ) అంబర్ కిషోర్ ఝా ను శుక్రవారం మంథని మున్సిపల్ చైర్మన్ పోడ్నాల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సిపిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంథని మున్సిపల్ పరిధిలోని పలు సమస్యలు, ప్రజలకు సంబంధించిన అంశాలపై సీపీ అంబర్ కిషోర్ ఝా తో ఆయన చర్చించారు.అలాగే మంథని పట్టణంలో నిర్వహించనున్న గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లు, శాంతిభద్రతల పరిరక్షణ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. గణపతి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సిపి ని చైర్మన్ పోడ్నాల శ్రీనివాస్ కోరారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం

-మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

-ఎస్‌జీఎఫ్ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం

వార్త దీపిక న్యూస్ :

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల క్రీడా మైదానం లో ఈ నెల 8న మంథని రూరల్, మంథని అర్బన్, ముత్తారం, రామగిరి ఎస్‌జీఎఫ్ జోనల్ లెవల్ స్పోర్ట్స్ మీట్‌ను ఘనంగా ప్రారంబించగా, క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ చేతుల మీదుగా బహుమతులను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని, వారికి సరైన అవకాశాలు కల్పించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం – క్రీడల ద్వారా ప్రతిభకు ప్రోత్సాహం అనే లక్ష్యంతో క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ పోటీల ద్వారా ప్రతిభను కనబరిచిన క్రీడాకారులు భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, నిర్వాహకులను ఈ సందర్భంగా కొత్త శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మాచిడి రాజు గౌడ్, ఆర్ టిఐ మెంబర్ మంథని సురేష్, పీఈటి దొమ్మటి రవి, పిడి కొమురోజు శ్రీనివాస్, వివిధ పాటశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



రేవంత్ డైరెక్షన్‌లోనే అంతా జరిగింది...

మొదటిపేజీ తరువాయి

ఈ తోపులాటలోనే మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి కిందపడిపోయారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యక్ష ఆదేశాలతోనే పోలీసు బలగాలు తమపై ఈ స్థాయిలో విరుచుకుపడ్డాయని ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు.శాసనసభ లోపలైనా ఈ దాడిపై ప్రభుత్వం చర్చ జరుపుతుందని, సీఎం లేదా హోంమంత్రి బాధ్యత వహించి మాట్లాడతారని భావించామని, కానీ దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోకపోగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపైనే ఎదురు కేసులు బనాయించారని సబిత ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా ఎమ్మెల్యేలను లైంగికంగా వేధించారంటూ అసత్య ఫిర్యాదులు చేయించడం, కేసీఆర్ నివాసం వద్దకు నిరసనకారులను పంపడం వంటివన్నీ సీఎం రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లోనే జరిగాయని ఆరోపించారు. రాష్ట్రంలో న్యాయం జరగకపోవడం వల్లే తాము ఢిల్లీకి వచ్చి జాతీయ కమిషన్లను ఆశ్రయించాల్సి వచ్చిందని, ఇది తెలంగాణ ప్రభుత్వానికి సిగ్గుచేటని వ్యాఖ్యానించారు.వంద రోజుల్లో ఇస్తామన్న హామీలను నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు మహిళా కానిస్టేబుళ్లను అడ్డుపెట్టుకుని 'శిఖండి రాజకీయాలు' చేస్తోందని ధ్వజమెత్తారు. 22ఏ పేరుతో కోటి ఎకరాలను నిషేధిత జాబితాలో చేర్చి భారీ భూదందాకు తెరలేపారని విమర్శించారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు ఈ దాడుల ఘటనలపై సమగ్ర లేఖలు రాస్తున్నామని, కాంగ్రెస్ నాయకత్వం దీనిపై వెంటనే స్పందించి సమాధానం చెప్పాలని సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు.

TGTEL/26/A5513 వార్త దీపిక

సంగారెడ్డి లో బ్యాంకు ఉద్యోగుల సమ్మె

సంగారెడ్డి, సెప్టెంబర్ 11, వార్త దీపిక న్యూస్ :

యూఎఫ్‌బీయూ పిలుపుతో బ్యాంకు ఉద్యోగులు దేశవ్యాప్తంగా సమ్మెకు దిగారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సంగారెడ్డి లోని బ్యాంకు ఉద్యోగులు నిరసన చేపట్టారు. ఏఐబీఈఏ, ఏఐబీఓసీ, బీఈఎఫ్ఐ, ఏఐఆర్ఆర్‌బీఈఏ తదితర బ్యాంకు ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో ఈ సమ్మె కొనసాగుతోంది. బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, తమ డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని సంఘాల నాయకులు కోరుతున్నారు. ఈ సమ్మె కారణంగా బ్యాంకింగ్ సేవలకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉంది. తమ డిమాండ్లు నెరవేరే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని ఉద్యోగ సంఘాల నేతలు స్పష్టం చేశారు.



మట్టి విగ్రహాన్ని పూజిదాం..!

బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి

సంగారెడ్డి, సెప్టెంబర్ 11, వార్త దీపిక న్యూస్ :

మట్టి వినాయక విగ్రహాన్ని పూజిద్దామని బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి సౌజన్యంతో వినాయకుని మట్టి విగ్రహాల పంపిణీ చేశారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని సంగారెడ్డి బార్ అసోసియేషన్ లో న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి సౌజన్యంతో శుక్రవారం విష్ణువర్ధన్ రెడ్డి మట్టి విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అందరూ మట్టి విగ్రహాలని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సంజీవరెడ్డి, న్యాయవాద పరిషత్ విభాగం విఠల్ రెడ్డి, మహేష్, కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.



పట్టణ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీగా మహేందర్ రెడ్డి

సంగారెడ్డి, సెప్టెంబర్ 11, వార్త దీపిక న్యూస్ :

సంగారెడ్డి పట్టణ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీగా నియమితులైన మహేందర్ రెడ్డి పట్టణ ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీగా నియమితులైన రాజులను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సన్మానించారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన నాయకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జగ్గారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ తోపాజి అనంత కిషన్, సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, వైస్ చైర్మన్ షఫీ, కౌన్సిలర్లు రవి నాయక్, కిరణ్, కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్, బొంగుల రవి తదితరులు పాల్గొన్నారు.



పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరు కృషి చేయాలి

ప్లాస్టిక్, కెమికల్ వద్దు... మట్టి విగ్రహాలను పూజిదాం

మాజీ మంత్రి హరీష్ రావుకు మట్టి గణపతి అందజేత

హైదరాబాద్, సెప్టెంబర్ 11, వార్త దీపిక న్యూస్ :

మాజీ మంత్రి హరీష్ రావును బిఆర్ఎస్వీ నాయకుడు అఖిల్ మర్యాదపూర్వకంగా కలిసి మట్టి వినాయక విగ్రహాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాల వినియోగాన్ని ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని అఖిల్ పేర్కొన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ప్రజలు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక విగ్రహాలను వినియోగించి పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించాలని సూచించారు. మట్టి విగ్రహాల వినియోగం ద్వారా నీటి కాలుష్యాన్ని నివారించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసద్, అడ్నాన్, సబీల్ తదితరులు పాల్గొన్నారు.



బిఆర్ఎస్ అరాచకానికి ప్రజలే బుద్ధి చెబుతారు

దళితులను అవమానిస్తే భారీ మూల్యం తప్పదు

కాంగ్రెస్ శ్రేణుల నిరసన కార్యక్రమంలో నిర్మలా జగ్గారెడ్డి







సంగారెడ్డి, సెప్టెంబర్ 11, వార్త దీపిక న్యూస్ :

అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వ్యవహరించిన తీరును నిరసిస్తూ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు సంగారెడ్డి పట్టణంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. రామ్‌నగర్‌లోని జగ్గారెడ్డి నివాసం నుంచి పాతబస్టాండ్‌లోని అంబేద్కర్ చౌరస్తా వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి నిర్మలా జగ్గారెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అరాచకం, గూండాయిజానికి పాల్పడ్డారని ఆరోపించారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన ప్రజాప్రతినిధులు అందుకు భిన్నంగా వ్యవహరించడం దారుణమన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇలాంటి ఘటనలు ఎక్కడా జరగలేదని విమర్శించారు. బిఆర్ఎస్ నేతలు తమకు తామే నెట్టుకుని, పోలీసులపై దాడి చేసి, తిరిగి తామే బాధితులమన్నట్లుగా వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. దళిత వర్గాన్ని అవమానించేలా బీఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలు, చర్యలను రాష్ట్ర ప్రజలంతా గమనించారని పేర్కొన్నారు. దళితులు నడిచిన నేలను పసుపు నీళ్లతో శుద్ధి చేయడం బీఆర్ఎస్ పార్టీ కుసంస్కారానికి, అనాగరిక చర్యలకు నిదర్శనమని నిర్మలా జగ్గారెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్న తీరును జీర్ణించుకోలేకే బీఆర్ఎస్ నేతలు అరాచకాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దళితులను అవమానించే విధంగా వ్యవహరిస్తున్న బీఆర్ఎస్ పార్టీ ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోక తప్పదని, ఇందుకు భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని నిర్మలా జగ్గారెడ్డి హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, మున్సిపల్ చైర్మన్ కూన వనితా సంతోష్,సిడిసి ఛైర్మెన్ రామ్ రెడ్డి, నాయకులు జార్జ్ ,కిరణ్ గౌడ్, సంతోష్ , శ్రీకాంత్ , రామ్ చందర్ నాయక్ , శ్రీకాంత్ రెడ్డి, సందీప్ రెడ్డి,భూమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఖబడ్దార్.. దళితులు గర్జిస్తే బిఆర్ఎస్ గయాబ్..!



దళితులు నడిచిన రోడ్డును శుద్ధి చేయడంపై కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆగ్రహం

కేసీఆర్‌ను దేవుడిగా భావిస్తూ.. దళితులను అవమానిస్తారా..?

మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి శివానందం

పావని గౌడ్‌పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

కెసిఆర్, కేటీఆర్,హరీష్ రావు క్షమాపణలు చెప్పాలి

పటాన్‌చెరు, సెప్టెంబర్ 11, వార్త దీపిక న్యూస్ :

ఎర్రవల్లి ఫాంహౌస్ వద్ద దళితులు అడుగుపెట్టిన అనంతరం వారు నడిచిన ప్రాంతాన్ని శుద్ధి చేశారంటూ వచ్చిన ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచే ఇలాంటి చర్యలను సహించేది లేదని స్పష్టం చేసింది. నియోజకవర్గ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకుడు దేవాదానం ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశానికి మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి శివానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాజీ కౌన్సిలర్ భరత్ తదితరులు పాల్గొన్నారు. దళితులు నడిచిన ప్రాంతాన్ని శుద్ధి చేయడం వంటి చర్యలు సామాజిక వివక్షను ప్రోత్సహించేలా ఉన్నాయని నాయకులు మండిపడ్డారు. మీడియా సమావేశంలో ఏపూరి శివానంద్ మాట్లాడుతూ దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ గతంలో దళితులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా నిరాశకు గురిచేశారని విమర్శించారు. కేసీఆర్‌ను దేవుడిగా భావిస్తూ.. అదే దళితుల పట్ల అవమానకరంగా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో దళితులు కీలక పాత్ర పోషించారని, ప్రజా గాయకుడు గద్దర్ సైతం దళితులు, బహుజనులు, అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడారని గుర్తుచేశారు. గద్దర్ వంటి ఉద్యమకారుడికి గతంలో జరిగిన అవమానకర పరిణామాలు



బాధాకరమని, నేడు దళితులు అడుగుపెట్టిన ప్రాంతాన్ని శుద్ధి చేయడం అదే వివక్షను గుర్తు చేస్తోందని అన్నారు. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దళిత సంక్షేమం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. దళిత కుటుంబాల అభ్యున్నతి,ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందన్నారు. ఒకవైపు దళితుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుంటే... మరోవైపు దళితులు నడిచిన ప్రాంతాన్ని శుద్ధి చేయడం వంటి చర్యలకు పాల్పడటం తీవ్రంగా ఖండించాల్సిన విషయమని మండిపడ్డారు. దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని, దళితులు గర్జిస్తే బీఆర్ఎస్ గయాబ్ అవుతుందని ఘాటుగా హెచ్చరించారు. ఈ ఘటన కు సంబందించి కెసిఆర్, కేటీఆర్ హరీష్ రావు క్షమాపణ చెప్పాలని తెలిపారు.

పావని గౌడ్‌పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

ఎర్రవల్లి ఫాంహౌస్ ఘటనకు సంబంధించి పావని గౌడ్‌పై ఎస్సీ--ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు పోలీసులను డిమాండ్ చేశారు. దళిత సమాజాన్ని అవమానించేలా వ్యాఖ్యలు, చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.పావని గౌడ్ దళిత సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ కౌన్సిలర్ భరత్ మాట్లాడుతూ దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయాలని చూస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు.దళితులను కించపరిచే చర్యలను ఏ స్థాయిలోనూ సహించేది లేదని, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ఎస్సీ సెల్ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుధాకర్ గౌడ్, పీటర్, మాజీ ఎంపీటీసీ,జై శ్రీ, మహేష్, శంకరయ్య, పీటర్, నాగేష్, చంద్రయ్య, ప్రవీణ్, రవి, సందీప్, హనుమంతు, కిరణ్, శ్రీను, ప్రకాష్ తదితర దళిత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పదవి బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తా

కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు రియాజ్

సంగారెడ్డి, సెప్టెంబర్ 11, వార్త దీపిక న్యూస్ :

నూతనంగా పదవి బాధ్యతలకు నియమితులైన మైనార్టీ అధ్యక్షుడు రియాజ్ ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీ బాధ్యతలను అప్పగించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిర్మల జగ్గారెడ్డి, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, పార్టీ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నియామకానికి సహకరించిన పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా మండలంలోని మైనార్టీ వర్గాలను పార్టీతో మరింతగా అనుసంధానం చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. మైనార్టీ వర్గాల సమస్యలను నాయకుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.పార్టీ అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నాయకులు, కార్యకర్తల సమన్వయంతో ముందుకు సాగుతానని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీకి మరింత బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.



TGTEL/26/A5513 వార్త దీపిక

ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు





ప్రజల అవసరాలకు మరిన్ని నిధుల కేటాయింపు

శాంతినగర్‌లో రూ.19 లక్షలతో పనులకు శంకుస్థాపన

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు, సెప్టెంబర్ 11, వార్త దీపిక న్యూస్ :

పటాన్‌చెరు పట్టణంలోని జేపీ కాలనీ డివిజన్లలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పటాన్‌చెరు డివిజన్ శాంతినగర్ కాలనీలో రూ.19 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న వర్షపు నీటి కాలువల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలంలో కాలనీల్లో నీరు నిలిచిపోకుండా అవసరమైన ప్రాంతాల్లో డ్రైనేజీ, వర్షపు నీటి కాలువల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. శాంతినగర్ కాలనీ ప్రజల దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించేందుకు రూ.19 లక్షల నిధులతో పనులు చేపడుతున్నట్లు చెప్పారు. జేపీ కాలనీ డివిజన్లలో ఇప్పటికే పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు తదితర మౌలిక వసతులను దశలవారీగా మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయడంతో పాటు నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి, శ్రీధర్ చారి, కాలనీ అధ్యక్షులు అంజిరెడ్డి, ఈఈ సురేష్, డీఈ కృష్ణవేణి, ఏఈ లావణ్య, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

మట్టి గణపతిని పూజిదాం

మట్టి గణపతుల పంపిణీ


మున్సిపల్ చైర్మన్ వనిత సంతోష

సంగారెడ్డి, సెప్టెంబర్ 11, వార్త దీపిక న్యూస్ :

సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత సంతోష్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత సంతోష్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్ఠించి పూజించాలని సూచించారు. మట్టి గణపతులను వినియోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటంతో పాటు, గణపతి నిమజ్జనం అనంతరం చెరువుల్లోని జలచరాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉంటుందని తెలిపారు. ప్రజలందరు పర్యావరణహితంగా వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మున్సిపల్ కమీషనర్ కోరారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ విజయలక్ష్మి మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జీర్లపల్లిలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





ఉపాధ్యాయులకు ఘన సన్మానం

సర్పంచ్ అమరేశ్వరి శివమణి

ఝరాసంగం, సెప్టెంబర్ 11, వార్త దీపిక న్యూస్ :

మండల పరిధిలోని జీర్లపల్లి గ్రామంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అమరేశ్వరి శివమణి, గ్రామ పెద్ద వెంకట్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది నాయకుని చిరంజీవితో పాటు ఇతర ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అమరేశ్వరి శివమణి మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలను పెంపొందించేలా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పేర్కొన్నారు. వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా పాఠశాల సిబ్బంది కృషి చేయాలని అన్నారు. పాఠశాల అభివృద్ధికి గ్రామ ప్రజల సహకారం కొనసాగుతుందని తెలిపారు.సన్మానం అందుకున్న ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది గ్రామ సర్పంచ్, పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా 'గ్రీన్ గణేశా' కార్యక్రమం

కాకతీయ పాఠశాలో గ్రీన్ గణేష్ పై అవగాహన

జహీరాబాద్, సెప్టెంబర్ 11, వార్త దీపిక న్యూస్ :

జై బోలో గణేష వినాయక చవితి పండుగను పురస్కరించుకుని కాకతీయ పాఠశాలలో పర్యావరణ హిత మట్టి వినాయక విగ్రహాల తయారీ 'గ్రీన్ గణేశా' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ మల్లేశం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్యార్థులు, విద్యార్థినీలకు గ్రీన్ గణేశ, మట్టి గణపతుల ప్రాముఖ్యతను వివరించారు. పర్యావరణానికి హాని కలిగించే రసాయన విగ్రహాలను పక్కనబెట్టి, ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలనే పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకతీయ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినీలు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులకు, సిబ్బంది, విద్యార్థులకు వినాయక చవితి పండగ శుభాకాంక్షలు తెలిపారు.



గణేష్ ఉత్సవాలపై పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

శాంతిభద్రతలకు పెద్దపీట

శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలి

అర్డిఓ కర్ర అనితా

తాండూర్ సెప్టెంబర్ 11, వార్త దీపిక న్యూస్ :

గణేష్ ఉత్సవాలలో భాగంగా వినాయక చవితి పండగ సందర్భంగా నిమజ్జనోత్సవానికి పకడ్బందీ ప్రణాళికను ఏర్పాట్లను చేపట్టాలని అర్డిఓ కర్ర అనితా అన్నారు. శుక్రవారం అన్ని శాఖల అధికారులతో సమావేశంలో ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా విద్యుత్, వినాయక మండపాలు, నిమజ్జనం వద్ద పకడ్బందీగా ఏర్పాట్లను చేపట్టాలని కోరారు. వినాయక మండపాల నిర్వహకులు ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగు జాగ్రతలు తీసుకోవాలని, ఏవైనా సమస్య ఉంటే ముందుగా నే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. యువతకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించాలని పేర్కొన్నారు. పర్యావరణానికి మేలు, మన ఆరోగ్యానికి మేలు" అనే సందేశాన్ని సమాజానికి అందించారు. కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణ, నీటి కాలుష్య నివారణ, ప్లాస్టిక్/రసాయన రహిత పండుగల నిర్వహణపై వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్, పోలీసు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షునిగా ప్రసన్న కుమార్

సంగారెడ్డి, సెప్టెంబర్ 11, వార్త దీపిక న్యూస్ :

కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి పట్టణ ఎస్సీ సెల్ కమిటీ అధ్యక్షునిగా ప్రసన్న కుమార్ నియమితులయ్యారు. తమపై నమ్మకం ఉంచి బాధ్యతను అప్పగించినందుకు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి, డిసిసి అధ్యక్షురాలు శ తూర్పు నిర్మలా జగ్గారెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ, టిపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత కృష్ణా, బ్లాక్ కాంగ్రెస్ జార్జ్, టౌన్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కూన వనితా సంతోష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.



డిజిల్ అయిపోయింది... బస్సు అగింది

తాండూర్ సెప్టెంబర్ 11, వార్త దీపిక న్యూస్ :

డీజిల్ లేకపోవడంతో అనంతగిరిగుట్టపై ఆర్టిసి బస్సు ప్రయాణంలో అగింది. శుక్రవారం తాండూర్ పట్టణానికి చెందిన ఆర్టీసీ బస్సు డీజిల్ లేక అనంతగిరి గుట్టపై నిలిచిపోయింది హైదరాబాద్ నుండి తాండూర్ కి వస్తుండగా బస్సు ఆగిపోవడంతో ప్రయాణికులు సుమారు గంటపాటు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొంతసేపటి తర్వాత మరో బస్సు రావడంతో ప్రయాణికులు అందులో తరలించారు. డీజిల్ లేకుండా బస్సు నడపడం ఆర్టిసి తీరుపై ప్రయాణికుల ప్రజలు మండిపడ్డారు.



Printed, published & Owned by erlla pavan kumar, printed at Saketh Publications, #sy. No-312, Trinetra comples Sangareddy, Telangana -502001.Editor erlla pavan kumar, Rni Regn. No.TG TEL/26/A5513.Email:pavanerla@gmail.como.offic:4-7-25b/h.balajinagar sangareddy :cell:9666466984